జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | బుధవారం 27 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 302 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కోకాపేట కొత్త చెరువులో అక్రమ నిర్మాణాలపై

# హైడ్రా కొరడా

**22 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల యజమానులు కబ్జా**

**1.20 ఎకరాలలో గోల్డ్ ఫిష్ విల్లాస్ సంస్థ ప్లేగ్రౌండ్, పార్కు నిర్మాణం**

**భారీ పోలీసు బందోబస్తు మధ్య చెరువులో నిర్మించిన నిర్మాణాలు కూల్చివేత**

**2,200 కోట్ల విలువ చేసే 22 ఎకరాలను కాపాడిన హైడ్రా**

**అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన హైడ్రా**







ప్రభుత్వ భూములు కబ్జాపై హైడ్రా అధికారులు కన్నెర్ర జేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండల పరిధిలోని కోకాపేట గ్రామంలో ఉన్న కొత్తచెరువు ఎఫ్టిఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా అందులో 22 ఎకరాల మీద ఆక్రమించి పలు నిర్మాణ సంస్థ లు అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు స్థానికులు పలుమాలు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో నేరుగా హైడ్రా అధికారులు కొత్తచెరువు పరిశీలించి చెరువు ఎఫ్టీల్ పరిధిలో 22 ఎకరాలలో ఆక్రమణలు జరిగినట్లు గుర్తించారు.

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో మంగళవారం గండిపేట మండలంలోని కోకాపేట గ్రామ పరిధిలో ఉన్న కొత్తచెరువు ఎఫ్టీఎల్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా అధికారులు జెసిబి లతో అక్రమ నిర్మాణాలు పూర్తిగా నేలమట్టం చేశారు. 22 ఎకరాల ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసి రోడ్లు షెడ్లు అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ 22 ఎకరాల్లో గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ఆ సంస్థ 1.20 కబ్జా చేసి ప్లే గ్రౌండ్, పార్కుల నిర్మాణం చేపట్టిందన్నారు. కబ్జా చేసిన 22 ఎకరాల చెరువు భూమిని కాపాడు హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ కాపాడిన 22 ఎకరాల భూమి బహిరంగ మార్కెట్లో 2,200 కోట్లు వరకు ఉంటుందని అంచనా వేశారు. హైడ్రాధికారులు కొత్తచెరువులో అక్రమ నిర్మాణాలు తొలగించి చెరువు భూమిని కాపాడడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, హైడ్రాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

---

# రైతు గోస -- బీజేపీ భరోసా బస్సు యాత్రకు భారీ స్పందన

. భువనగిరి, జనగామలో రైతులతో మమేకమైన బీజేపీ నేతలు

.రాష్ట్రవ్యాప్తంగా రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం: నాయకులు



**బోయిన్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి):**

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస -- బీజేపీ భరోసా" మూడు రోజుల బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మంగళవారం భువనగిరి, జనగామ ప్రాంతాల్లో నిర్వహించిన యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణ, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, హరీష్ రావు, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలు, సాగునీటి సమస్యలు, మద్దతు ధరల అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతులకు భరోసా కల్పించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ బస్సు యాత్ర కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్య రెడ్డి, జె. సురేందర్ రెడ్డి, వై. సుదర్శన్ రెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, పిట్ల నాగేశ్, సూర్య, రాజిరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వికారాబాద్, గజ్వేల్‌లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ కొమురయ్య అంజిరెడ్డి తదితర నాయకులు హాజరయ్యారు.

---

## తెలంగాణకు మణిహారంలా

# కోహెడ మార్కెట్.!

**వచ్చే నెల 3న ముఖ్యమంత్రి చేతుల మీదుగా మార్కెట్ శంకుస్థాపన**

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**

**రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు అందరికీ న్యాయం చేస్తాం.!**

**స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం మే 26 ప్రజాజ్యోతి:**

జూన్ 3వ తేదీన కోహెడలో జరిగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమమునకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీలతో కలిసి కోహెడలో జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమమునకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా జిహెచ్ఎంసి, ఆదిబట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధి కోహెడ రెవిన్యూ సర్వే నంబర్ 167/1లో కోహెడ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు జూన్ నెల 3న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 239 ఎకరాలు కేటాయించిన నేపథ్యంలో 167/1లో సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ 239 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమును నిర్మించడం జరుగుతుందని, తెలంగాణకు మణిహారంలగా కోహెడ మార్కెట్ ఉంటుందని తెలిపారు. జూన్ 3న శంకుస్థాపన కార్యక్రమమును ముఖ్యమంత్రి చేతులమీదుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అందరికీ నాయ్యం చేయడం జరుగుతుందని అన్నారు.

మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమమునకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం అందించి విజయవంతం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు ఎమ్మెల్యే కు నకిలీ ఫోన్ కాల్

-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని చేటుగాడి సంభాషణ

--అప్రమత్తమైన ఎమ్మెల్యే సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు

-వెల్లడించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అధికారులు



**తాండూరు మే 26 ప్రజా జ్యోతి :-** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి నకిలీ ఫోన్ కాల్ చేసిన సైబర్ క్రైమ్ నేరగాడు మోసం చేసే ప్రత్నానాన్ని ఎమ్మెల్యే తిప్పి కొట్టాడు. మంగళవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి వచ్చిన ఓ ఫోన్ కాల్ ను రావడంతో మాట్లాడే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే కు అటు నుంచి నేను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అంటూ పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి ఏకంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మోసం చేయడానికి ప్రయత్నించిన ఘటన వెలుగులోకి వచ్చింది. నేను ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి మాట్లాడుతున్న అని వచ్చిన ఫోన్ కాల్ చూడగా ట్రూ కాలర్ లో దిలీప్ కుమార్ అనే పేరు ఉన్నట్లు చెప్పారు. అటునుంచి ఫోన్ చేసిన వ్యక్తి మాట్లాడిన తీరును గమనించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అప్రతం అయినట్టు చెప్పారు. ఇటీవల ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి కూడా ఇలాంటి నకిలీ ఫోన్ కాల్ వచ్చిన ఘటన గుర్తు చేసుకున్నా ఎమ్మెల్యే వికారాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ అధికారులను లక్ష్యంగా చేసుకుని నకిలీ పేర్లతో ఫోన్ కాల్స్ చేసి మోసాలకు పాల్పడే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ విషయంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే నకిలీ గుర్తింపులతో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం, సైబర్ క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకోవాలనే విషయంపై చర్చించనున్నట్లు చెప్పారు.

## ఐకెపి వివోఏల నిరవధిక సమ్మె

-ఉద్యోగ భద్రత-పని భారం తగ్గించాలి

-సమానం పనికి సమాన వేతనం ఇవ్వాలి

-ఇంకా ఎన్ని సంవత్సరాలు వెట్టి చాకిరి



**బషీరాబాద్ మే 25 ప్రజా జ్యోతి:**బషీరాబాద్ మండల కేంద్రంలో సమ్మెక్య భవనం ముందు మంగళవారం రోజు నిరవధిక సమ్మె చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఐకెపి వివోల మండల సంఘం అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత పని భారం తగ్గించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి చాలీచాలని జీతాలతో మా కుటుంబాలను నెట్టుకొస్తున్నాం. ఇంకా ఎన్ని సంవత్సరాలు వెట్టి చాకిరి చేయాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనీసం 20,000 జీతం అన్న వివోలకు అందిస్తే మా కుటుంబాలు ముందుకు సాగుతాయని అన్నారు. వివో లకు ప్రమోషన్తో సీసీలుగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. 20 లక్షల జీవిత బీమా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో ఒక నెల జీతం మాది అని వారన్నారు. ఈ విధంగా అయితే మా కుటుంబాలు ఏ విధంగా ముందుకు సాగుతాయని అన్నారు. మా డిమాండ్స్ నెరవేరేవరకు సమ్మె ఇదే విధంగా కొనసాగిస్తామని అన్నారు. బషీరాబాద్ మండలం వివో ఏల సీనియర్ సంఘం సభ్యురాలికి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివో ల సంఘం కార్యదర్శిలు సంఘం సభ్యులు బుగ్గోజి, సాయిలు వెంకటేష్ కవితా రేణుక జయమ్మ చిత్ర ఈశ్వరమ్మ రాధిక మౌనిక భాగ్యమ్మ వివిధ గ్రామాల నుంచి వచ్చిన వివో లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయి :అగ్రికల్చర్ ఏఓ అనిత



**బషీరాబాద్ మే 26(విశాల తెలంగాణ)** బషీరాబాద్ మండల పరిధిలో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో 30 క్వింటాళ్ల జనుము విత్తనాలు రైతులకు అందుబాటు లో ఉన్నాయి. ఏవో అనిత అన్నారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ రైతులకు జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. జనుము క్వింటాల్ ధర రూ.15,550 కానీ 50% సబ్సిడీతో రూ.7,775 వస్తుంది. జనుము 40 కిలోల బస్తా ధర రూ. 6220 కానీ 50% సబ్సిడీతో రూ. 3110 వస్తుంది. కావలసిన వారు బషీరాబాద్ మండల కేంద్రంలో సంప్రదించగలరని పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్ తీసుకొని మీ సంబంధిత ఏఈఓ లను సంప్రదించి టోకెన్ తీసుకోగలరు. ఏఈఓ కాంటాక్ట్ నంబర్స్ నవాంద్గి వసీం 8977769033,ఎక్మాయి నవీన్8977768996, కాశీంపూర్ సౌమ్య 8977768997, మతట్టి వీజయ్8977768998, కొర్విచెడ్ సామెల్ 8977769032,నీళ్ళు పల్లి ప్రవీణ్ 897776903 ఎఈఓ లను సంప్రదించగలరు.

## రేణుక ఎల్లమ్మ దర్శించుకున్న కంజెర్ల విజయలక్ష్మి

– కొత్లాపూర్ మాజీ సర్పంచ్లు, ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ లను సన్మానించిన కంచర్ల విజయలక్ష్మి




**తాండూరు మే 26 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూరు గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను మాజీ మంత్రి కంజెర్ల లక్ష్మీనారాయణ కోడలు కంజెర్ల విజయలక్ష్మి మంగళవారం నాడు దర్శించుకున్నారు.నెల రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలను పురస్కరించుకొని కంజెర్ల విజయలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి మాజీ చైర్మన్ నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు అనిత, సాయిలు దంపతులను ఆమె సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అనుకుంటున్నా కళ ఈరోజు నెరవేరింది అన్నారు. కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను దర్శించుకోవాలన్న నా కోరిక ఈరోజు నెరవేరిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. తాను వచ్చే జాతర ఉత్సవాలకు మళ్లీ తిరిగి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటానని చెప్పారు. నెల రోజుల పాటు జరిగే ఈ జాతర ఉత్సవాలు ఇంత ప్రశాంతంగా ఇంత వైభవంగా జరుగుతాయని ఊహించుకోలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు చెవిటి నర్సింలు,పూట్య నాయక్,సాకలి రాజు, శంషాదిన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో కోనుగోలు కేంద్రం ప్రారంభం

– రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

– కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

– చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్ వెల్లడి



**ధారూర్, మే 26( ప్రజా జ్యోతి):** రైతులు దళారులని నమ్మి మోసపోవద్దని, ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేయాలని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని నాగసమందర్ గ్రామంలో నాగసముందర్ క్లస్టర్ వద్ద హరిదారుపల్లి పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలతో హరిదాసుపల్లి పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని స్పీకర్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కు ధన్యవాదాలు తెలిపారు. గత నెలలో గ్రామసభలో గ్రామ రైతులు ఐ.కె.పి సెంటర్ వద్దని, పి.ఎ.సి.ఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందడంతో ఈ విషయం స్పీకర్ దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేకజరువతో నేడు వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని రైతులు చిందించకుండా కొనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధురి సంగీత, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, ఏఈఓ హరిప్రసాద్, పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, గ్రామం వార్డ్ మెంబర్లు, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో బాల్య వివాహాలద నిర్మూలనపై అవగాహన సదస్సు

– పురోహితులు పెళ్లి ముహూర్తం సమయంలో వయస్సు ధ్రువీకరణ పత్రం అడగాలి

– అనుమానాస్పద సందర్భంలో 1098 కు కాల్ చేయాలి

– జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి








**వికారాబాద్ ప్రతినిధి, మే 26(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వికారాబాద్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మిషన్ వాత్సల్య పథకం తో పాటు మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. జిల్లాలోని పురోహితులు, ఖ్వాజిలు, పాస్టర్లు పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి బి. కృష్ణవేణి మాట్లాడుతూ, జిల్లాలో ఇంకా బాల్య వివాహాలు కొనసాగుతున్నాయని, వాటిని అరికట్టడం అందరి బాధ్యత అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం, నిరక్షరాస్యత కారణంగా ఈ సమస్య ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన అంశాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పెళ్లి ముహూర్తం నిర్ణయించే సమయంలో వయస్సు ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని, అనుమానాస్పద సందర్భాల్లో వెంటనే అధికారులకు లేదా 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ వెంకటేష్ మాట్లాడుతూ, తెలంగాణలో బాల్య వివాహాలు అధికంగా నమోదవుతున్న జిల్లాల్లో వికారాబాద్ ఒకటిగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. గ్రామస్థాయిలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను బలోపేతం చేయాలని, విద్యార్థుల హాజరు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బాల్య వివాహ నిర్ధారణకు ఆధార్ కార్డు కాదు, బర్త్ సర్టిఫికేట్ లేదా ఎస్ఎస్‌సి మెమోనే ప్రమాణికమని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులకు బాల్య వివాహాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం ముఖ్యమని అన్నారు. బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ కాంతారావు మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల తల్లి, శిశువు ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. బాల్య వివాహాల సమాచారం కోసం 1098 నంబర్‌కు కాల్ చేయాలని, సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పీ జానయ్య, సీడీపీఓలు, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు, మిషన్ వాత్సల్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం

-మెరుపు దాడుల్లో నలుగురి అరెస్ట్

– 6.7 క్వింటాళ్ల స్వాధీనం






**వికారాబాద్ ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో రైతులను మోసం చేస్తున్న నకిలీ పత్తి విత్తనాల మాఫియాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేపట్టి భారీ ఎత్తున నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఎస్‌కే అన్వార్ పాషా నేతృత్వంలో నిర్వహించిన రెండు వ్యూహాత్మక ఆపరేషన్లలో నలుగురు నిందితులు అరెస్టయ్యారు. రావులపల్లి వద్ద పక్కా సమాచారంతో నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు, అక్రమంగా నకిలీ విత్తనాలు తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని 2.5 క్వింటాళ్ల విత్తనాలతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. ఇదే సమయంలో దౌల్తాబాద్ పరిధిలో నిర్వహించిన మరో దాడిలో ముగ్గురు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి వద్ద నుండి 4.2 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మొత్తం ఈ రెండు దాడుల్లో కలిపి 6.7 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరిస్తూ, రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అక్రమాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. సమర్థవంతంగా ఆపరేషన్ నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఆమె అభినందించారు.

## వికారాబాద్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు వేగవంతం

– నాయకుల సమన్వయంతో విస్తృత చర్చ





**వికారాబాద్ ప్రతినిధి, మే 26(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించేందుకు వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నియోజకవర్గం మెంబర్షిప్ ఇన్‌చార్జ్ గట్టు రామచంద్ర రావు , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు విస్తరించాలని, ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో పారదర్శకతతో పాటు వేగం పెంచడం అవసరమని వారు సూచించారు. ఈ సమావేశంలో నాగేందర్ గౌడ్, శుభప్రద్ పటేల్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలు, పట్టణాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ సహకారం అందించారు. మొత్తంగా ఈ సమావేశం ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత సమగ్రంగా ముందుకు తీసుకెళ్లేందుకు వ్యూహాలు రూపొందించబడినట్లు నాయకులు వెల్లడించారు.

## గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధులు తవ్వకాలు



**బషీరాబాద్ మే 26 (ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండలం జీవన్గి, జెట్టూరు కాగ్న నది గ్రామ శివారులో సంకూర్ బసంతప్ప పొలంలో శ్రీ వేణి (సంగమేశ్వర )దేవాలయము నిర్మించారు. ఈ గుడి నిర్మించేటప్పుడు కాశీ నుండి లింగాలు విగ్రహాలు తెప్పించి స్థాపించారు. ఈ గుడి నిర్మించి ఎన్నో సంవత్సరాలు అయి ఉండొచ్చు అని గుర్తుతెలియని దుండగులు ఈ సంగమేశ్వర దేవాలయంలో కాశీ నుండి తెచ్చిన విగ్రహాలు ఉన్నాయి కదా ఆ విగ్రహాల కింద బంగారం ఉండొచ్చని అనుమానంతో గుప్తనిధుల తవ్వారు. ఆ ప్రాంతంలో మాస్కులు, చేతి గ్లౌజులు పడి ఉన్నాయి అని ఈరోజు ఉదయమున మేకల కాపరులు చుసి గ్రామ ప్రజలకు ఇట్టి విషయాన్ని తెలిపినట్లు సమాచారం.

## జాతర ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు

-ప్రశాంతంగా కొనసాగిన కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర. ఉత్సవాలు

-అమ్మవారి ఆశీర్వాదంతో ప్రశాంతంగా ఉత్సవాలు

-ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**తాండూరు మే 26 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు మా గ్రామం పైన మెండుగా ఉండడంతోనే ఈ ఏడాది జాతర ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చెప్పారు. గ తేడాది కంటే ఈ ఏడాది భక్తుల రద్దీ కూడా అధికంగా ఉందన్నారు. అదేవిధంగా ఆలయానికి అనేకమంది ప్రముఖులు వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారని వివరించారు. ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడంతో ఆలయం వద్ద ప్రశాంత వాతావరణం నెలకొంది అన్నారు. కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు మొక్కులు తీర్చుకోవడం కోసం ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల చివరినాటికి జాతర ఉత్సవాలు పూర్తవుతాయని చెప్పారు. అదేవిధంగా ఈ ఏడాది రైతులతో పాటు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు వివరించారు. జాతర ఉత్సవాలు ముగిసిన అనంతరం వ్యవసాయ పనులు మొదలు కావడం కూడా సాంప్రదాయ బద్ధంగా వస్తుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో మంచి వర్షాలతో పాటు ప్రశాంతవంతమైన మనసు అందరికీ ఉండేటట్లు చూడాలని అమ్మవారిని కోరినట్లు పేర్కొన్నారు.

## పురుషోత్తమ మాస ప్రత్యేక కార్యక్రమం



**అల్వాల్, మే 26 (ప్రజా జ్యోతి):** అల్వాల్ పట్టణ పరిధి సూర్య నగర్ లోని శివ సాయి దేవాలయంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం సూర్యానగర్ ఆధ్వర్యంలో పురుషోత్తమ మాసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 33 మంది బ్రాహ్మణోత్తములకు సామూహికంగా అధిక వాయనం అందజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ సంఘ అధ్యక్షుడు తమ నివాసంలో భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇచ్చాం..

- మాకు ఉపాధి కావాలి...
- పర్యావరణానికి ముప్పు కలిగించే "ఎకో టౌన్" మాకొద్దు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ కలిసిన ఎమ్మెల్యే
- తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకూడదంటూ ఎమ్మెల్యే భేటి





**కొత్తూర్ మే 26 (ప్రజా జ్యోతి):** ఇండస్ట్రియల్ పార్కు కోసమని పేదలు భూములు ఇచ్చారు.. ఇక్కడ ఉపాధి దొరుకుతుందని భావించారు.. తీరా పర్యావరణంతో పాటు ప్రజల జీవితాలను నాశనం చేసే ఏకో టౌన్ మాకొద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" జిహెచ్ఎంసి కమిషనర్ తో అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ను ఏర్పాటు చేయవద్దని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ను కలిశారు. స్థానిక నాయకుడు తాండ్ర కాశీనాథ్ రెడ్డితో కలిసి కమిషనర్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. మేము ఎకో టౌన్ ప్రతిపాదనకు పూర్తిగా వ్యతిరేకం, మా ప్రజలు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పడితే ఇక్కడి ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భూములు ఇచ్చారు కానీ ఎకో టౌన్ లాంటి ప్రతిపాదన తెచ్చి మా ప్రాంతాలలో పర్యావరణ సమస్యలను కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేమని ఎమ్మెల్యే కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. ఎకో టోన్ ఏర్పాటు కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 4 చోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఏకో టౌన్ లో కేవలం చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ( వేస్ట్ టు ఎనర్జీ) అనేది మున్సిపల్ ఘన వ్యర్థాలను (మురికి చెత్త) ఇంధనంగా మార్చి విద్యుత్తును తయారు చేస్తారు. అలాగే రీసైక్లింగ్ ప్రక్రియ చేస్తారు అని తెలిపారు. సిద్దాపూర్ లో ఏకో టౌన్ ప్రతిపాదన వద్దని ఎమ్మెల్యే కోరుతున్నందున ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

# మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు - సీఐ కె నరసింహ

- మహిళను వేధించిన యువకుడికి 5 రోజుల జైలు శిక్ష



**హైదరాబాద్ మే 26 ( ప్రజా తెలంగాణ ) :** మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం,వేధింపులకు పాల్పడడం వంటి ఘటనలను సహించబోమని మరోసారి స్పష్టం చేస్తూ న్యాయస్థానం కఠిన తీర్పు వెలువరించింది. మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళను దూషిస్తూ, అసభ్యంగా ప్రవర్తించి బహిరంగంగా గందరగోళం సృష్టించిన యువకుడికి కోర్టు 5 రోజుల జైలు శిక్ష విధించింది. పోలీసుల వివరాల ప్రకారం, ఎన్. సుధీర్ కుమార్ (24), శాలివాహన్ నగర్, ముసారంబాగ్‌కు చెందిన వ్యక్తి ఓ మహిళతో అనుచితంగా ప్రవర్తిస్తూ, ఆమెను దూషించి బహిరంగ శాంతిభద్రతలకు విఘాతం కలిగించాడు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన మలక్‌పేట్ పోలీసులు సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 70-సి కింద ఈ-పెట్టీ కేసు నెం. 743/2026 (ఎస్‌టీసీ నెం. 3275/2026) నమోదు చేసి వెంటనే చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. ఈ కేసును దర్యాప్తు అధికారి ఎస్ఐ ఎం. తేజ్యా నాయక్, కోర్టు డ్యూటీ అధికారి రామ్‌సంతోష్ (పీసీ-5678) సమర్థవంతంగా విచారించి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానానికి సమర్పించారు. నిందితుడిని మంగళవారం 7వ ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం. భాస్కర్ ఎదుట హాజరుపరచగా, పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన అనంతరం నిందితుడిని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం 5 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ సందర్భంగా మలక్‌పేట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. నరసింహ మాట్లాడుతూ, మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తన లేదా ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యల పట్ల పోలీసు శాఖ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అమలు చేస్తోందన్నారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల గౌరవాన్ని కాపాడడంలో పోలీసు శాఖ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఈ తీర్పు సమాజానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# విద్యారంగా సమస్యలు వెంటనే పరిష్కరించాలి


- టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని కలసిన తెలంగాణ విద్యార్థి సంఘాల చైర్మన్ ఎరవెల్లి జగన్



**కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలపైన, ఉన్నత విద్యపై తెలంగాణ టీపీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలు, ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఆర్థిక దోపిడీ అరికట్టాలని, డొనేషన్స్ పేరిట కోట్ల డబ్బులు కొల్లకొడుతున్నారని, అదేవిదంగా పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలనీ కోరారు. ఒకవేళ ఉన్నతవిద్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించకపోతే, రియంబర్స్మెంట్ ఇవ్వకపోతే నిరుపేద, బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత విద్య దూరం ఆయె అవకాశం ఉందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి వీటిమీద చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి సంఘాలు, జెఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఇట్టి అంశాలపైన సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాని మహేష్ కుమార్ గౌడ్ అన్నారని అన్నారు. అనంతరం ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీపీసీసీ ప్రోటోకాల్ సభ్యులు కెవి ప్రసాద్, దళిత సంఘాల నాయకులు మలాకి, ఓబీసీఫ్ అధ్యక్షులు సందీప్, క్రిస్టియన్ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు మ్యాతువ్, డిఎస్ఎఫ్ ప్రెసిడెంట్ వివేక్ పటేల్, ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్, జెఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నాయకులు అలెక్స్, దినకర్, జానీ, రాహుల్, అభిషేక్ వర్మ, సుదీర్, ప్రేమ్ సాగర్, యస్వంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా

. ముగ్గురు నిరుపేదలకు రూ.7.75 లక్షల ఎల్ ఓ సిలు అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నిరుపేదలకు నిమ్స్ ఆస్పత్రిలో వైద్య చికిత్స కోసం మంజూరైన మొత్తం రూ.7.75 లక్షల విలువైన ఎల్ ఓ సిలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం తన నివాస కార్యాలయంలో అందజేశారు.లబ్ధిదారులలో బాలంరాయికి చెందిన పిల్లి పర్ణికకు రూ.3.75 లక్షలు, లక్ష్మీనగర్ కాలనీకి చెందిన సోనియా యాదవ్‌కు రూ.2.50 లక్షలు, తాడుబండకు చెందిన నాగరాజుకు రూ.1.50 లక్షల ఎల్ వో సిలను ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్ ఓ సిలు, సీఎంఆర్ఎఫ్ ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తోందన్నారు.లబ్ధిదారులు నిమ్స్‌లో మెరుగైన చికిత్స పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఎల్ ఓ సిలు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీగణేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు

## ఐటీసీ క్యాండిమ్యాన్ సాఫ్ట్ చ్యూస్ టీవీసీ విడుదల

**హైదరాబాద్, మే 26 (ప్రజా జ్యోతి) :** క్యాండిమ్యాన్ ఫ్రూటీ ఫన్ సాఫ్ట్ చ్యూస్ కొరకు ఐటిసి క్యాండిమ్యాన్ ఒక కొత్త ప్రచార చిత్రాన్ని(టీవీసీ) విడుదల చేసి తన ప్రతిష్ఠాత్మకమైన 'కుచ్ భీ కరేగా ఫర్ క్యాండీమ్యాన్' ప్రచారాన్ని తిరిగి తీసుకొచ్చినట్లు ఐటీసీ ఫుడ్స్ డివిజన్ హెడ్ సుభాష్ బలార్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉల్క చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ రాకేష్ మీనన్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రకటనలో క్యాండిమ్యాన్ ఫ్రూటీ ఫన్ సాఫ్ట్ చ్యూస్ తీసుకెళ్తున్న ట్రక్‌ను 'టోల్ కీపర్స్' అడ్డుకోవడం, తర్వాత జరిగే సరదా, ఊహాత్మక మలుపులు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. చ్యూయి, జ్యూసీ, ఫ్రూటీ ఫన్ భావనతో ఈ ప్రచారాన్ని రూపొందించినట్లు తెలిపారు. పిల్లలకు మరింత దగ్గరగా ఉండేలా కథను వినోదాత్మకంగా తీర్చిదిద్దామని చెప్పారు. ఈ కొత్త ప్రచారంతో కన్ఫెక్షనరీ రంగంలో రుచి ఆధారిత మార్కెటింగ్ నుంచి అనుభవం, ఆధారిత ప్రచారాల వైపు మార్పును ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్స్ సమస్యల సోదర కోసం మహా పాదయాత్ర

- రెండవ రోజు మహాపాద యాత్రకు సంఘీభావం తెలిపిన
- టిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ గోపు సదానంద్




**ఉప్పల్,ఎమే 26, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్స్ ప్రధాన సమస్యలు అయిన ఆటో రెన్యువల్ మరియు కన్సాలిడేటెడ్ పే సాధన కోసం చేపట్టిన మహా పాదయాత్ర రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. మంగళవారం పాదయాత్ర భువగిరి నుండి ఘట్కేసర్ వరకు సాగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి గెస్ట్ లెక్చరర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్స్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా సేవలు అందిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహించడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఆటో రెన్యువల్ అమలు చేసి, కన్సాలిడేటెడ్ పే విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.అలాగే మూడవ రోజు మహా పాదయాత్రను మరింత విజయవంతం చేయాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్‌కు పిలుపునిచ్చారు ఆటో రెన్యువల్, కన్సాలిడేటెడ్ పే వంటి ప్రధాన సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ మహా పాదయాత్రకు గోపు సధనంద్ ఇంచార్జి తెలంగాణ రక్షణ సమితి ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం మద్దతు తెలియజేశారు

## వివోఏలకు రూ.20 వేల వేతనం ఇవ్వాలి

- వివోఏ రమేష్
- తొమ్మిదో రోజు చేరుకున్న వివోఏల సమ్మె



**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి, నెలకు రూ.20 వేల కనీస వేతనం ఇవ్వాలని వివోఏ రమేష్ డిమాండ్ చేశారు. చేవెళ్లలో వివోఏల సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఆయన మాట్లాడుతూ...మహిళలకు సంబంధించిన ప్రతి కార్యక్రమంలో వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పే ప్రభుత్వం, ఆ దిశగా పనిచేస్తున్న వివోఏల సేవలను గుర్తించాలని కోరారు. ప్రభుత్వ సమావేశాలు, సభలకు మహిళలను సమీకరించడంలో వివోఏలే ముందుంటున్నప్పటికీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కనీస వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి ప్రమీల, కోశాధికారి రావుల జ్యోతి, సలహాదారు చంద్రశేఖర్‌తో పాటు పద్మ, అస్రా బేగం, సుశీల, మంజుల, మాధవి, హేమలత, లలిత, సుజాత, ప్రేమలత, సుమలత, అమృత, స్వప్న, శిరీష, జంగయ్య, రాములు, నిర్మల, అనిత తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి - ఓయూ సీఐ మహేష్

అక్రమంగా పశువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు - సీఐ
వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరం - సీఐ మహేష్




**హైదరాబాద్ మే 26 ( ప్రజా జ్యోతి ) :** ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని ఓయూ సీఐ మహేష్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు,లేదా డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఇప్పటికే పలు చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణా దారులు అందరూ పశు వైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్యమంత్రి మీద మాట్లాడిన అసభ్య పదజాలాన్ని తీవ్రంగా ఖండించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

- కూకట్ పల్లి నియోజకవర్గంలో మీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులమీద శ్వేతా పత్రం విడుదల చేయాలి
- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి లో సోమవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యమంత్రి మీద మాట్లాడిన పరుష పదజాలాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కృష్ణారావు హద్దులు దాటి మాట్లాడుతున్నాడు, ఇకనైనా పిచ్చి కూతలు కూయడం ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని, మీ తాటాక చప్పుళ్ళతో భయపడే రోజులు పోయాయి కాకి కూతలు మానుకోండి.. ప్రజలకు సేవ ఎలా చేయాలో నేర్చుకోండి. ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్ధాలు ఆడుతున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. నోటిదురుసు ఉంది మరి మైక్ ఉంది కదా ఏది పెడుతే అది మాట్లాడడం సరికాదు అని అన్నారు. మీ హయాంలో జరిగిన 90% అభివృద్ధి పనుల మీద శ్వేతా పత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ అందులో భాగంగా హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలైందని గొప్ప చరిత్ర కలిగిన మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని అన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించింది అని అన్నారు. ఇది ఎన్నికల అభివృద్ధి కాదు నిరంతరం కొనసాగే ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్ అని అన్నారు.

## మల్లాపూర్ డివిజన్లో 78 లక్షలతో సిసి రోడ్డు పనులు

- మాజీ కార్పొరేటర్ తో కలిసి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, మే 26, ప్రజా జ్యోతి :** శక్తి సాయి నగర్ డివిజన్ ( ఓల్డ్ మల్లాపూర్ డివిజన్ ) బ్రహ్మపురి కాలనీ లో 78 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్ ల పనులను పరిశీలించిన ఉప్పల్ నియోజికవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, అధికారులు ఏ ఈ స్పందన తో కలిసి రోడ్ పనులు, వాటి పరిమాణాలు,లెవలింగ్, ర్యాంపుల విషయాల గురించి వారికి సూచించారు, ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు.స్థానికులు మాదా శంకర్ గౌడ్,యాకుబ్,చారి, తీగుళ్ల శ్రీనివాస్,అల్లాడి కృష్ణ యాదవ్,నర్సింహ రెడ్డి,ధర్మ రెడ్డి నరేందర్ రెడ్డి,కృష్ణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పద్మా రెడ్డి,మెండ రఘువరన్ మల్లా రెడ్డి,నెల్లుట్ల శ్రీనివాస్,రాపోలు శ్రీనివాస్ తునికి నాని సూర్యవర్ధన్ పాల్గొన్నారు..

## నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ



సమస్యల పైన, బుధవారం నియోజకవర్గంలో ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు పర్యటన ఉన్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపైన వారు చర్చించారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, తూము వేణు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పుశెట్టి దినేష్, గంధము రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ వైభవ్ రెడ్డి



**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రంగారెడ్డి జిల్లా చేవెళ్లకు చెందిన డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల ప్రాంతానికి చెందిన బీజేపీ, బీజేవైఎం నాయకులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. యువత సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ బలోపేతానికి వైభవ్ రెడ్డి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని యువ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు శ్రమిస్తానని వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. అవకాశం కల్పించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె

**అల్వాల్, మే 26 (ప్రజా జ్యోతి):** తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె ఇంకా కొనసాగుతోందని సంఘ నాయకులు తెలిపారు. మంగళవారం అల్వాల్ లోని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మె



కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్-12లో బిల్డర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు జరిగిన సమావేశంలో సెంట్రింగ్ రేట్లపై చర్చలు నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ధరలకు కాంట్రాక్టర్లు సూచించిన రేట్లు సమంజసంగానే ఉన్నాయని, అవి ఆచరణ సాధ్యమైనవేనని బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే కాంట్రాక్టర్లు ప్రభుత్వం ముందుంచిన డిమాండ్లపై ఈ నెల 27న లేబర్ కమిషనర్‌తో చర్చలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. లేబర్ కమిషనర్ నుంచి సానుకూల స్పందన వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. సమ్మెను విజయవంతం చేయడానికి అన్ని ప్రాంతాల సెంట్రింగ్ కాంట్రాక్టర్లు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్యాల శ్వేతకు రజక సంఘం నేతల సన్మానం



**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చిట్యాల శ్వేతను చేవెళ్ల మండల రజక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పాలకుర్తిలోని ఆమె నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిహెచ్ జంగయ్య, పాండు, శ్రీనివాస్, న్యాలట మాజీ ఉపసర్పంచ్ సిహెచ్ శ్రీశైలం, చేవెళ్ల మండల రజక సంఘం మాజీ అధ్యక్షులు చెన్నయ్యల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారంలో సమర్థంగా పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగ సంఘాల ఆపీస్ బేరర్స్ బదిలీలకు మినహాయింపు ఇవ్వాలి

- జిల్లా అదనపు కలెక్టరుకు వినతి పత్రం అందజేత
- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్, అధికారులు

**ఇబ్రహీంపట్నం మే 26 ప్రజాజ్యోతి:** ఉద్యోగ బదిలీలలో ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్స్ కి మినహాయింపు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కిరణ్మయికి, జిల్లా పంచాయతీ అధికారికి సురేష్ మోహన్, జిల్లా వైద్యా





అధికారి స్వర్ణ కుమారిలకు వినతి పత్రం అందజేసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్ బృందం. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షు యశ్వంత్ మాట్లాడుతూ... ప్రభుత్వ జీఓ ప్రకారం ఉద్యోగ సంఘాలలో పనిచేసే ఆఫీస్ బేరర్ కి మినహాయింపు వర్తింపచేయాలని, వినతి పత్రం అందజేస్తూ పై అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ జీవో సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మాధవ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాణి (మహిళా విభాగం), గాయత్రి జాయింట్ సెక్రెటరీ (మహిళా విభాగం) సభ్యులు ఏ.మహేందర్, గౌస్, భిక్షపతి, శివకుమార్, శ్రీకాంత్, మల్లేశ్, బాషయ్య, వెంకటేష్, వెంకట్ రెడ్డి, మహేష్ గౌడ్, శంకర్, రాజు గౌడ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు జరుగుతుందంటే పార్టీలకతీతంగా ముందుంటా

- ఖైతలాపూర్ లోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖైతలాపూర్ లోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో అమృతనగర్ తండకు చేందిన 62 మందికి బుధవారం ఇళ్లు పంపిణీ కి సంబంధించి మౌలిక సదుపాయాలు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో బాలానగర్ చిత్తారమ్మ బస్తీలో, ఖైతలపూర్ లో మొట్ట మొదటగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించుకున్నాం అని, అయితే అమృతనగర్ తండా వాసులు కు గతంలో లాటరీ ద్వారా 67 మందికి ఇళ్లు వచ్చాయని, మిగతా 62 మంది నిరుపేదలకు ఇక్కడే కేటాయించామని



తెలిపారు. అలాగే స్థానికంగా ఉన్న ప్రజలకు 10% కేటాయించాలని విలేకరులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించే విధంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కి విజ్ఞప్తి చేశారు. ఫతేనగర్ లోని ఏ ప్రాంతంలో అయితే అమృత నగర్ తండావాసులు ఖాళీ చేశారో ఆ ప్రాంతంలో తిరిగి వారికే ఉపయోగపడే విధంగా ఆ భూమి వద్ద వారికి ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని ఒకవేళ ఆ విధంగా చేయని పక్షంలో సిఎస్ఆర్ ఫండ్ ద్వారా నేనే నిర్మిస్తానని అన్నారు. నిరుపేదల విషయంలో రాజకీయాలు పక్కన పెట్టాలని, తాను ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటానని, ప్రజలకు మేలు జరుగుతుందంటే పార్టీలకతీతంగా తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, పండాలసతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్వో స్వామి, ఇంజనీరింగ్, హౌసింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై డీఎంహెచ్ఓ తనిఖీలు

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులు,వైద్య సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలి
- రంగారెడ్డి డీఎంహెచ్ఓ డాక్టర్.స్వర్ణకుమారి

**తలకొండపల్లి,మే 26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గట్టుఇప్పలపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్.స్వర్ణకుమారి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఆకస్మిక తనిఖీలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని పలు రికార్డులను డీఎంహెచ్ఓ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి సేవలు,వార్డులు, ల్యాబ్,ఫార్మసీ,మందుల నిల్వలు,పారిశుధ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.హాజరు రిజిస్టర్,స్టాక్ రిజిస్టర్,రోగుల కేస్ షీట్లు తనిఖీ చేసి,వైద్యులు,వైద్య సిబ్బందితో మాట్లాడారు.ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై డిఎంహెచ్వో అసంతృప్తివ్యక్తం చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులు,వైద్య సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నానని హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే



ప్రతి పేద రోగికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.సమయపాలన పాటించని డాక్టర్లు,వైద్య సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకొని వారికి మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు.ఆస్పత్రికి వచ్చే రోగులకు మందుల కొరత లేకుండా చూడాలని తెలిపారు.ఆసుపత్రి ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలి అని సిబ్బందికి సూచించారు.గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు,పీహెచ్సీలో కుక్క కాటు,పాము కాటు,కోతి కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.రోగులకు టీకాలు,సీజనల్ వ్యాధుల పట్ల నివారణ,ప్రభుత్వ ఆదేశానుసారం,వడదెబ్బకు సంబంధించి కేసుల వివరాలపై ఆరా తీశారు.వడ దెబ్బతో మృతి చెందిన



వారి వివరాలపై పూర్తి సేకరణ నిర్వహించారు.రాబోయే వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి హెచ్ఈఓ ప్రకాష్,ఆయుర్వేదిక్ ఆఫీసర్ బాలరాజ్,ఫార్మసీ ఆఫీసర్ మల్లయ్య, స్టాఫ్ నర్స్ ప్రదీప తలకొండపల్లి స్టాఫ్ నర్స్ యాదమ్మ ఎం.ఎల్.హెచ్.పి రాము,సూపర్వైజర్ యాదమ్మ తదితరులున్నారు.

# బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలకు ఎన్నో అనార్థాలు

- బాల్య వివాహాలు చట్టవిరుద్ధం
- అంగన్వాడీ సూపర్ వైజర్ రేణుక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 26 (ప్రజా జ్యోతి)** బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఆడపిల్లకు తనకే కాకుండా సమాజానికి కూడా ఎంతో నష్టమని రేణుక అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడలోని వార్డు కార్యాలయంలో బాల్యవివాహాల నివారణ- బాల్యవివాహాలు చేయటం వల్ల జరిగే నష్టాలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు, 21 ఏళ్లు నిండిన తర్వాతే అబ్బాయిలకు వివాహాలు చేయాలని సూచించారు. అమ్మాయి అబ్బాయిలకు పెళ్లి వయసు రాకముందే వివాహాలు చేసినట్లయితే వారు



శారీరకంగా ఆర్థికంగా ఇతర సమస్యలతో బాధపడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లలోపు వివాహాలు జరిపించినట్లయితే చట్టపరంగా ఇరు కుటుంబాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఎక్కడైనా బాల్యవివాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి



ఫోన్ చేసి సమాచారం అందించవచ్చున్నారు. బాల్య దశలో ఉన్నప్పుడు పౌష్టిక ఆహారం తీసుకోవడంతో పాటు సరైన విద్య బోధన క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు.

ఈ కార్యక్రమంలో రాందాస్, వేద పండితుడు రాజేశ్వర్ శర్మ, ఐసిడిఎస్ సిబ్బంది రాజేశ్వరి, సరస్వతి, విశాలిని, లలిత, నాగలక్ష్మి, తల్లిదండ్రులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదింటి నిర్మాణాలకు సిమెంట్ పంపిణీ

**తలకొండపల్లి,మే26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాంపూర్



గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన మీసాల శ్రీశైలం,దొరుబాయి అంజయ్యల అసంపూర్తి ఇంటి నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం గ్రామ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిమెంట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబాలు ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కటికెల యాదయ్య,మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీసాల రాములు,మీసాల అంజయ్య,వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,యువ నాయకులు చిల్కం శేఖర్,సప్పిడి పాండు,పబ్బ సంపత్ కుమార్,రొయ్యల రమేష్,శివ కుమార్,మీసాల అర్జున్ తదితరులున్నారు.

## డా. వైభవ్ రెడ్డికి ఘన సన్మానం

**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ యువమోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన డా. మల్గారి వైభవ్ రెడ్డిని భాజపా చేవెళ్ల మున్సిపల్ శాఖ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ కోసం



వైభవ్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడం సంతోషకరమన్నారు. యువతలో చైతన్యం తీసుకువస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ కృష్ణగౌడ్‌తో పాటు పార్టీ నాయకులు ఇంద్రసేన రెడ్డి, బాల్‌రెడ్డి, చీర శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అభిశేఖర్ రెడ్డి, గణేష్, పురుషోత్తం రెడ్డి, మిట్టూ, జయసింహ రెడ్డి తదితరులు పాల్గొని డా. మల్గారి వైభవ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## డిఓటి ప్యానెల్ ముందు ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్

-సేవను సమర్థించుకున్న ఎయిర్‌టెల్ నెట్ న్యూట్రాలిటీని ఖండించింది

**శేరిలింగంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి):** టెలికమ్యూనికేషన్స్ శాఖ ప్యానెల్ ముందు భారతీ ఎయిర్‌టెల్ తన కొత్త ప్రియారిటీ పోస్ట్‌పెయిడ్ సేవను సమర్థించుకుంది. 5జి నెట్‌వర్క్ స్లైసింగ్ ద్వారా అందించబడుతున్న ఈ సేవ, నెట్ న్యూట్రాలిటీ నిబంధనలను ఉల్లంఘించదని, అలాగే ప్రీపెయిడ్ వినియోగదారుల సేవా నాణ్యతను తగ్గించదని స్పష్టం చేసింది.కమ్యూనికేషన్లు మరియు సమాచార సాంకేతికతపై గల కమిటీ కోరిన వివరణకు ప్రతిస్పందనగా ఎయిర్‌టెల్ సమర్పించిన నివేదిక ప్రకారం, సేవలను అందించేందుకు 5జి యొక్క ప్రధాన విశేషాలను వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వకపోవడం, దేశంలో 6జి సామర్థ్యాన్ని ప్రమాదంలో పడేస్తుందని ఆ సంస్థ పేర్కొంది.

ప్రియారిటీ పోస్ట్‌పెయిడ్ కంటెంట్-న్యూట్రల్ పద్ధతిలో అమలు చేయబడింది మరియు ఇది ఇప్పటికే ఉన్న ట్రాయ్,డీఓటీ ఫ్రేమ్‌వర్క్‌కు పూర్తిగా అనుగుణంగా ఉంటుంది.ఏ అప్లికేషన్‌ను బ్లాక్ చేయడం, థ్రాట్లింగ్ చేయడం, కంటెంట్ ఆధారిత ప్రాధాన్యత,జీరో-రేటింగ్ లేదా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వంటివి ఇందులో ఉండవు,అని ఎయిర్‌టెల్ తెలిపింది.ఎయిర్‌టెల్ మే 19న ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను ప్రారంభించింది, ఇవి పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు రద్దీగా ఉండే మార్కెట్లలో కూడా స్థిరమైన వేగాన్ని అందిస్తాయని హామీ ఇస్తున్నాయి.ప్రీపెయిడ్ లేదా పోస్ట్‌పెయిడ్ అయినా,ఏ కస్టమర్‌కైనా ఎయిర్‌టెల్, ప్రయారిటీ ఫీచర్ సేవల నాణ్యతను తగ్గించదు,అని కంపెనీ తెలిపింది.ప్రస్తుతం, రద్దీ సమయాల్లో మొత్తం 5జి సామర్థ్య వినియోగం సుమారు 38 శాతంగా ఉందని ఆ సంస్థ తెలిపింది.ఇందులో పోస్ట్‌పెయిడ్ ట్రాఫిక్ వాటా కేవలం 4 శాతం మాత్రమేనని, అయితే,ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ కోసం ఒక వర్చువల్ టన్నెల్" (స్లైస్)ను ప్రవేశపెట్టిన తర్వాత, ఈ వాటా సుమారు 6 శాతానికి పెరిగే అవకాశం ఉందని ఆ సంస్థ పేర్కొంది.ప్రీపెయిడ్ ఇతర ప్రాధాన్యత లేని ట్రాఫిక్‌కు మొత్తం సామర్థ్యంలో సుమారు 60 శాతం వరకు అదనపు వెసులుబాటు ఉందని, దీని ద్వారా ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ ప్రీపెయిడ్ వినియోగదారులకు అంతరాయం కలిగించదని మరియు కలిగించజాలదని స్పష్టమవుతోంది.

# గర్భిణీ మహిళలకు సరైన వైద్య సేవలు అందించాలి

- ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలి
- మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి
- రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి
- కొత్తూరు, కేశంపేట్, తలకొండపల్లి, గట్టు ఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 26 (ప్రజా జ్యోతి):** గర్భిణీ మహిళలకు సరైన వైద్య సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి సూచించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా లోని కొత్తూరు, కేశంపేట్, తలకొండపల్లి, గట్టు ఇప్పలపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.స్వర్ణ కుమారి అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను , సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి నేడు విధులకు హాజరు కాని సిబ్బందికి మెమోలు జారీ చేస్తామని తెలియజేశారు . అనంతరం హాస్పిటల్ ల లోని బెడ్లను , మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ లను హాస్పిటల్ ల పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .గర్భిణీలకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని, ప్రతి మంగళవారం మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్ లను ప్రతి మంగళవారం నిర్వహించడమే కాకుండా క్లినిక్ లకు వచ్చే మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని జిల్లా స్థాయి ఆసుపత్రులకు రిఫరల్ చేయాలని తెలిపారు. అలాగే మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రక్తహీనత ఉన్నవారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు వేచి ఉండే ప్రాంతంలో కూర్చునే ఏర్పాట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవా భావంతో పనిచేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్స్ సమస్యల సోదర కోసం మహా పాదయాత్ర

- రెండవ రోజు మహాపాద యాత్రకు సంఘీభావం తెలిపిన
- టిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ గోపు సదానంద్



**ఉప్పల్,ఎమే 26, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్స్ ప్రధాన సమస్యలు అయిన ఆటో రెన్యువల్ మరియు కన్సాలిడేటెడ్ పే సాధన కోసం చేపట్టిన మహా పాదయాత్ర రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. మంగళవారం పాదయాత్ర భువగిరి నుండి ఘట్కేసర్ వరకు సాగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి గెస్ట్ లెక్చరర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్స్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా సేవలు అందిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహించడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఆటో రెన్యువల్ అమలు చేసి, కన్సాలిడేటెడ్ పే విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.అలాగే మూడవ రోజు మహా పాదయాత్రను మరింత విజయవంతం చేయాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్‌కు పిలుపునిచ్చారు ఆటో రెన్యువల్, కన్సాలిడేటెడ్ పే వంటి ప్రధాన సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ మహా పాదయాత్రకు గోపు సధనంద్ ఇంచార్జి తెలంగాణ రక్షణ సమితి ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం మద్దతు తెలియజేశారు

# అంబులెన్స్‌కు దారి లేక వృద్ధుడి మృతి





.బోయిన్‌పల్లిలో అమానుష ఘటన

. రోడ్డుపై వాహనాల పార్కింగ్‌తో గంటసేపు చిక్కుకున్న అంబులెన్స్

బోయిన్‌పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న కుటుంబ సభ్యులు, స్థానికులు

**బోయిన్‌పల్లి, మే 26 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. రహదారిపై అస్తవ్యస్తంగా నిలిపిన వాహనాల కారణంగా అంబులెన్స్‌కు దారి లేకపోవడంతో గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఓ వృద్ధుడు అంబులెన్స్‌లోనే మృతి చెందాడు.స్థానికుల వివరాల ప్రకారం.. అంబేద్కర్‌నగర్‌కు చెందిన పోచయ్య (60)కు అకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్య రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అంబులెన్స్ ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసింది. అయితే రహదారికి ఇరువైపులా మార్కెట్‌కు సంబంధించిన కూరగాయల రవాణా వాహనాలు, ఇతర వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో అంబులెన్స్ ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది.దాదాపు గంటసేపు అంబులెన్స్ అక్కడే నిలిచిపోవడంతో పోచయ్య పరిస్థితి విషమించి గుండెపోటుతో అంబులెన్స్‌లోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, స్థానికులు బోయిన్‌పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రహదారి మొత్తం వాహనాలతో నిండిపోవడంతో అత్యవసర వాహనాలకు సైతం దారి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న బోయిన్‌పల్లి సీఐ తిరుపతి రాజ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని సముదాయించి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఈద్గాలో సీసీ ఫ్లోరింగ్ పనులు పరిశీలించిన రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి):** డివిజన్ ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నానని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.శేరిలింగంపల్లి డివిజన్... గోపినగర్ లోని ఈద్గా వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ ఫ్లోరింగ్ పనులను స్థానిక ముస్లిం సోదరులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు కార్పొరేటర్ ని శాలువతో సత్కరించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈద్గా ఒకేసారి వేల సంఖ్యలో ప్రజలను ఏకం చేస్తుందని ఇది కుల,మత ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా అందరూ భుజం భుజం కలిపి ప్రార్థించేలా చేస్తూ.. సామాజిక సమానత్వాన్ని చాటే ఒక పవిత్రమైన ప్రదేశమని అందులో భాగంగా ఈద్గా కు మెరుగైన వసతులు కల్పించాలని ప్రత్యేక చొరువ తీసుకొని ఎమ్మెల్యే సహకారంతో అధికారులతో చర్చించి సీసీ ఫ్లోరింగ్ వేయించినట్లు తెలిపారు.అలాగే సీసీ రోడ్డు, ఈద్గా సుందరీకరణకు,పలు అభివృద్ధి పనుల కోసం నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాకేర్, షకీల్, అజామ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గోపి నగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, ముంతాజ్ బేగం, ఇజాజ్, ముక్రమ్ ,అషు, సల్మాన్,తాహెర్, షైబాజ్,జావీద్, దావుద్, సుధాకర్, రవీందర్, మహేష్, సందీప్, కృష్ణ, చారీ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**తలకొండపల్లి,మే 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సంస్థ (బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్) చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని మంగళవారం వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం,బడుగు,బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో బీసీలందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సహాయం,స్వయం ఉపాధి పథకాలు అందేలా కార్పొరేషన్ ద్వారా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా,నిరుపేద బీసీల ముఖాల్లో ఆనందం చూడటమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం,బలహీన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన నూతి శ్రీకాంత్ గౌడ్ నాయకత్వంలో బీసీ కార్పొరేషన్ మరింత ప్రగతి సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షాబుద్దీన్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బాలానగర్, మే 26 (ప్రజా జ్యోతి) :** గుర్తు తెలియని ఓ వ్యక్తి గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల బాలానగర్ పీఎస్ సమీపంలోని గౌతమ్ నగర్ ప్రధాన రహదారిపై గుర్తు తెలియని ఓ వ్యక్తి (50) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడన్న సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతున్న అతను సోమవారం రాత్రి మృతి చెందగా మృతదేహాన్ని మార్చురీలో భద్ర పర్చినట్లు తెలిపారు. మృతుడి బంధువులు, తెలిసినా వారు ఎవరైనా ఉంటే 87126 63384 లేదా 8712663209 నెంబర్‌ను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు సూచించారు.

## ఉపాధికి అండగా తోపుదు బండి అందజేత

.సమతానగర్ యువకుడికి ఆర్థిక సహాయం చేసిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, మే 26 (ప్రజా జ్యోతి):** సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మరోసారి తన సేవా మనసును చాటుకున్నారు.ఓల్డ్ బోయిన్‌పల్లి సమతానగర్‌కు చెందిన వసీం ఖాన్ ఉపాధి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ముద్దం నరసింహ యాదవ్, అతనికి జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో తోపుడు బండిని అందజేయడంతో పాటు ఆర్థిక సహాయాన్ని కూడా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. అవసరంలో ఉన్న వారికి తన వంతు సహాయం ఎప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముద్దం మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రాంగణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

. న్యూ బోయిన్‌పల్లి పెన్షన్ లేన్‌లో పారిశుధ్య శుభ్రత

.పనులను పరిశోధిస్తున్న జంపన్ ప్రతాప్



**బోయిన్‌పల్లి, మే 26 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని న్యూ బోయిన్‌పల్లి పెన్షన్ లేన్ వార్డు-1లో ఉన్న ఈద్గా ప్రాంగణంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది కలిసి ఈద్గా పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించారు. మురుగును తొలగించడం, చెత్తను తరలించడం, పరిసర ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంపాన ప్రతాప్, దఫేదార్ గణేష్ , పారిశుధ్య కార్మికులు పాల్గొని శుభ్రత పనులను పర్యవేక్షించారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వారు కోరారు.

## వేసవి సెలవుల్లో పిల్లలు క్రీడల వైపు మళ్లాలి

. సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించిన జంపన ప్రతాప్



**బోయిన్‌పల్లి, మే 26 (ప్రజాజ్యోతి):** వేసవి సెలవులను పిల్లలు సద్వినియోగం చేసుకుంటూ సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి వివిధ క్రీడల్లో శిక్షణ పొందాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు.న్యూ బోయిన్‌పల్లి 1వ వార్డు పరిధిలోని చిన్నతోకట్ట, బాపూజీనగర్, సంజీవయ్య వీకర్ సెక్షన్ కాలనీ, కడక్‌పూర్ ప్రాంతాల చిన్నారులకు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో జంపన యువసేన సభ్యులు షట్టిల్ బ్యాట్లు, క్రికెట్ కిట్లు, వాలీబాల్‌తో పాటు ఇతర క్రీడా సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, చిన్నారులకు సెల్‌ఫోన్లు వ్యసనంగా మారుతున్నాయని, తల్లిదండ్రులు కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు పిల్లలు కాలనీలు, బస్తీల్లో క్రీడల్లో పాల్గొని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శశి, వరప్రసాద్, ముకేశ్ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మహేందర్ నియామకం



**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం మాచన్‌పల్లి గ్రామానికి చెందిన కూతురు మహేందర్‌కు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ పట్ల ఆయన కనబరుస్తున్న అంకితభావం, యువత సమస్యలపై నిరంతర పోరాటం, సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్రను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఈ అవకాశం కల్పించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కూతురు మహేందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేశ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశయ సాధన కోసం, యువత అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## సంజీవయ్య నగర్ బస్తీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సతీష్ గుప్తా చొరవ

. మహిళలతో కలిసి మారేడ్పల్లి ఏఈకి వినతిపత్రం

. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు బస్తీవాసుల కృతజ్ఞతలు



**బోయిన్ పల్లి,మే26.(ప్రజా జ్యోతి):** గత వారం రోజులుగా సంజీవయ్యా నగర్ వీకర్ సెక్షన్ బస్తీలో రాత్రిపూట తరచూ విద్యుత్ కోతలు చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో బస్తీ మహిళలు తమ సమస్యను స్థానిక నాయకుడు సతీష్ గుప్తా దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వెంటనే స్పందించిన సతీష్ గుప్తా విద్యుత్ శాఖ ఏ.డితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు.అనంతరం బస్తీ మహిళలతో కలిసి మారేడ్పల్లి విద్యుత్ శాఖ ఏ ఈని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదుపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే మరమ్మతు పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తక్షణ స్పందన చూపిన ఏడి, ఏఈ అధికారులకు సతీష్ గుప్తా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా సమస్యను పరిష్కరించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర బోయ(వాల్మీకి ) కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా బోయ నాగేష్



**తలకొండపల్లి,మే26 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర బోయ (వాల్మీకి )కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నిముతులైన బోయ నాగేష్ ను మంగళవారం ఆయన నివాసంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.వారికి పుష్పగుచ్చం అందజేసినారు. రాష్ట్రంలోని బోయ (వాల్మీకి) కోసం తగు న్యాయం చేసే దిశగా కృషి చేయాలని మహేష్ కోరారు. వెనుకబడిన వర్గాల సాధికారత కోసం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని కోరినట్లు గుజ్జుల మహేష్ తెలిపారు.

## అక్రమంగా గోవులను తరలిస్తుండగా పట్టుకున్న వెల్జాల్ గ్రామస్తులు



**తలకొండపల్లి,మే26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రధాన రహదారిపై టీఎస్06 యూసి9910 నెంబర్ గల అశోక లైలాండ్ వాహనంలో పెద్ద ఎద్దులను అక్రమంగా తరలిస్తున్నారని అనుమానంతో అ వాహనాన్ని వెల్జాల్ గ్రామస్తులు ఆపి విచారించారు.గోవులను ఎక్కడికి తీసుకెళ్తున్నారని డ్రైవర్ రఫీక్ ని అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్పడంతో స్థానిక పోలీసు వారికి సమాచారం ఇవ్వడం జరిగింది.విషయం తెలుసుకున్న సిఐ జానకిరామ్ రెడ్డి వెంటనే సిబ్బందికి చెప్పడంతో గోవులను తరలిస్తున్న వాహనాన్ని,తలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.బక్రీద్ పండుగ సందర్భంగా హిందువులు దేవతగా పూజించే గోవులను కోతకు అమ్మడం దారుణమని ఎవరైనా గోవులను కోతకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్జాల్ బిజెపి నాయకులు మంగళవారం డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం తదితరులున్నారు.

## బాల్య వివాహాలకు చెక్ పెట్టాలి

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- నాంచేరి సర్పంచ్ అశోక్



**చేవెళ్ల, మే 26 (ప్రజా జ్యోతి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్, సెర్ప్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల ఆరోగ్యం, చదువుపై పడే ప్రభావాలపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో నాంచేరి సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ.. బాలికలు ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి వ్యాయామం, ఆటలపై దృష్టి పెట్టాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నరేందర్, సీసీ మనయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏఎన్ఎం సిస్టర్, ఆశా వర్కర్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, పుష్పలత, అండాలు, కారోబార్ జంగయ్య, గ్రామ సంఘాల సభ్యులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలపై గాంధీ హాస్పిటల్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకస్మిక పర్యటన





. ఆశా వర్కర్లకు గుర్తింపు కార్డులు, ప్రత్యేక గది ఏర్పాటు చేయాలి

. గాంధీ హాస్పిటల్ అధికారులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదేశం

**బోయిన్ పల్లి,మే26.(ప్రజా జ్యోతి):** పేదల ప్రాణాలు కాపాడేందుకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు గాంధీ హాస్పిటల్‌లో సరైన గుర్తింపు, కనీస సౌకర్యాలు కల్పించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వారి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం నేరుగా గాంధీ హాస్పిటల్‌ను సందర్శించి సూపరింటెండెంట్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామాలు, బస్తీల్లో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే ఫ్రంట్‌లైన్ వారియర్స్ అని కొనియాడారు. హాస్పిటల్‌కు పేషెంట్లను తీసుకొచ్చే వారికి గుర్తింపు కార్డులు లేకపోవడం, కూర్చునేందుకు ప్రత్యేక గది లేకపోవడం, వాష్‌రూమ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే వారికి ఐడీ కార్డులు జారీ చేయడంతో పాటు ప్రత్యేక విశ్రాంతి గది, పరిశుభ్రమైన వాష్‌రూమ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఆశా వర్కర్లు దేవతలతో సమానం.. వారిని గౌరవంగా చూడాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం హాస్పిటల్‌లోని పలు వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి, అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే తక్షణ స్పందనపై ఆశా వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు.

# స్టే ఉన్న భూముల్లో పనులు చేయడం కోర్టు ధిక్కరణే

- అధికారుల్ని ప్రశ్నించిన ఫార్మా బాధిత రైతులు
- స్టే వర్తించదని పనులు చేస్తే చూస్తూ ఊరుకోం
- రైతుల ఆగ్రహంతో వెనుదిరిగిన అధికారులు

**యాచారం, మే 26 (ప్రజాజ్యోతి):** కోర్టు స్టే ఉన్న ఫార్మా భూముల్లో పోలీసు బలగాలను మోహరింపజేసి భూములు చదును చేసే పనుల్ని కచ్చితంగా అడ్డుకుంటామని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి పలువురు ఫార్మా బాధిత రైతులు కరాకండిగా చెప్పారు. స్టే ఆర్డర్ ను ధిక్కరిస్తూ చట్ట విరుద్ధంగా తాడిపర్తి, నానక్ నగర్ లో రైతుల భూముల్లో పనులు చేస్తున్న టిజిఐఐసి అధికారుల్ని పనులు నిలిపివేయాలని రైతులు అడ్డుకున్నారు. దీంతో అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. భూముల్లో స్టే ఉండగా పనులు ఎలా చేపడతారని పోలీసులను రైతులు ప్రశ్నించారు. హైకోర్టు స్టేను అమలు చేయాల్సిన అధికారులు, పోలీసులే కోర్టును ధిక్కరిస్తుంటే రైతుల ఇక ఎవరిని ఆశ్రయించాలని ఆవేదన చెందారు. హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ కు ఏమైనా విలువ ఉందా లేదా అని పోలీసులను ప్రశ్నించారు. కూలీలకు, రైతులకు స్టే ఆర్డర్ ఎవరికి వచ్చిందన్నది ప్రధానం కాదని అసైన్మెంట్, పట్టా భూముల్లో ఎలాంటి పనులు నిర్వహించొద్దని 2021 నుంచి స్టే ఆర్డర్ కొనసాగుతుందన్నారు. స్టే వర్తించదని ఎలాగైనా పనులు చేపడతామనడం ఎంతవరకు సమంజసం అన్నారు. పోలీసు వ్యవస్థ చట్టాలకు అండగా లేకుంటే ఇక బాధిత రైతులు తమ



గోడును ఎవరిని ఆశ్రయించి చెప్పుకోవాలని పోలీసులను ప్రశ్నించారు. ఏదేమైనా పనుల్ని అడ్డుకొని తీరుతామని రైతులు చెప్పడంతో అధికారులు, పోలీసులు చేసేదేమి లేక అక్కడి నుంచి జెసిబి లతో వెనుతిరిగారు.

# విద్యుత్ సమస్యలకు పరిష్కారం



**తలకొండపల్లి,మే26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడమటి తండా సరిహద్దు గ్రామమైన తాళ్లగుట్ట తండాలో గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.ఈ విషయం పట్ల పడమటి తండా గ్రామ సర్పంచ్ వి.శంకర్ ఫిర్యాదు మేరకు విద్యుత్ శాఖ ఏఈ సమన్వయంతో మంగళవారం గ్రామంలోని గత రెండు ఏళ్లుగా విద్యుత్తు సరఫరాతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మంగళవారం అధికారుల సమన్వయంతో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కరెంటు సమస్యలకు చెక్ పెట్టారు.ప్రస్తుతం ఎండలు పెరిగడంతో విద్యుత్ ఉపయోగం ఎక్కువగా ఉండడం వలన గ్రామంలో లోవోల్టేజ్ సమస్యలతో బాధపడుతూ వస్తున్న ప్రజానీకానికి నిత్యం విద్యుత్తు సమస్య తోడవడంతో చిన్నపిల్లలు ,వృద్ధులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, రాత్రిపూట చదువుకోడానికి ,నిద్రించడానికి సతమతమవుతున్నారని సర్పంచ్ తెలిపారు. మంగళవారం విద్యుత్ సమస్య తీరడంతో గ్రామస్తులు కలిసి సర్పంచ్ కు,విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.శంకర్ ఉప సర్పంచ్ రాత్లావత్.కిషన్ తదితరులున్నారు.

# మేర కుల జాతి ప్రభుత్వానికి రుణపడి ఉంది



- కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజం

హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వానికి మేర కుల జాతి రుణపడి ఉందని రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజం మరియు వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వెంటనే వివిధ కుల కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కులాల కార్పొరేషన్ లో మేర కులస్తులను గుర్తించి మేర కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి మరియు మంత్రివర్గానికి వివిధ ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో మేర కులస్తులకు ప్రత్యేకంగా ప్రజా సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తుందని, అదేవిధంగా రాష్ట్రంలోని మేర కులస్తులకు ఆర్థిక పరిపుష్టి, ఉపాధి సంక్షేమ పథకాలకు అధిక నిధులు కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వివోఏల సమస్యల పరిష్కారంకై ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన



**తలకొండపల్లి,మే 26 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విఓలను ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,విఓల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విఓఎలు అన్నారు.చాలీ చాలనీ జీతాలతో పనిచేస్తున్న విఓఎలకు 26వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు.విఓలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలతో పాటు,పని భారం తగ్గించాలని,అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని,58 జీవోను సవరించాలని,వివోఏలకు సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం రూ.20 లక్షల వరకు కల్పించాలన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ మాతృమూర్తికి పరామర్శ



**తలకొండపల్లి,మే26 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ యొక్క మాతృమూర్తి గత మూడు రోజుల క్రితం పాము కాటుకు గురై యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత ద్వారా విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షాబుద్దీన్,మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్,జూలపల్లి శ్రీనివాసులు మంగళవారం యశోద ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించడం జరిగింది.

## బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా రవీందర్ రెడ్డి



**యాచారం, మే 26 (ప్రజాజ్యోతి):** బీజేవైఎం జిల్లా గ్రామీణ అధికార ప్రతినిధిగా వన్నవాడ రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడారు. నూతనంగా తనకు అప్పగించిన బాధ్యతను నాయకులను సమన్వయం చేసుకొని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం ద్వారా బిజెపిని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. బాధ్యతాయుతంగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తాను అందించిన సేవలను గుర్తించి, ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే, జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ ఇతరులకు రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పోచబోయిన సురేష్ యాదవ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మన్సూరాబాద్‌లోని మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్‌లో రంగారెడ్డి జిల్లా క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, తెలంగాణ క్యారమ్ అసోసియేషన్ సహకారంతో మే 23 నుంచి 26 వరకు నిర్వహించిన తెలంగాణ స్టేట్ సీనియర్ స్టేట్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్--2026 ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన పోచబోయిన సురేష్ యాదవ్ యువత డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను అభినందించిన ఆయన విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.

## ఉప్పల్ పోలీస్ పరిధిలో ఉల్లంఘనలపై కఠిన చర్యలు

బహిరంగ మద్యం సేవనం, అర్ధరాత్రి దుకాణాల నిర్వహణపై 32 పెట్టీ కేసులు

ప్రతి కేసుకు రూ.500 చొప్పున జరిమానా వసూలు



**ఉప్పల్, మే 26, ప్రజా జ్యోతి :** ఉప్పల్ పోలీస్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతించిన సమయం దాటిన తర్వాత వ్యాపార సంస్థలను నిర్వహించడం వంటి ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 32 పెట్టీ కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందులో బహిరంగ మద్యం సేవనానికి సంబంధించి 19 కేసులు, అర్ధరాత్రి వరకు దుకాణాలు నిర్వహించిన ఘటనలపై 13 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి కేసుకు రూ.500 చొప్పున జరిమానా విధించగా, సంబంధిత వ్యక్తులు మొత్తం జరిమానా చెల్లించినట్లు పోలీసులు వెల్లడించారు.

## సూరారం కాలనీలో దాహార్తి తీర్చిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం -- పర్యావరణ పరిరక్షణపై కోల రవీందర్ ముదిరాజ్ పిలుపు



**కుత్బుల్లాపూర్ మే 26(ప్రజా జ్యోతి ):** సూరారం కాలనీ లాస్ట్ బస్ స్టాప్, ఎంబి గ్రామర్ స్కూల్, అంబేద్కర్ విగ్రహం వద్ద 60 యార్డ్స్ ప్రాంతాలలో మజ్జిగ ఇవ్వడం జరిగింది ప్లాస్టిక్ గ్లాసులు వాడకుండా పేపర్ గ్లాసుల్లో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన ఇంటి ముందర అరుగుపైన గాని ఒక కుర్చీ వేసి గాని బిందెలో గాని కుండలో కానీ దారిన పోయే వారికి నీటిని ఉంచాలని అట్టి బిందె పై చల్లటి తెల్లటి గుడ్డలు కట్టిపెట్టినట్లు అయితే మీరు సల్లగా ఉంటుందని తెలియపరిచినారు ఈరోజుకు నాలుగవ రోజు ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి,వేణు, శివ,కేశవ్,యాదవ్,లాల్ సింగ్ మొదలగు వారు పాల్గొన్నారు

## స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్.




**కుత్బుల్లాపూర్ మే 26(ప్రజా జ్యోతి ):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మంగళవారం రోజు కూన మహాలక్ష్మి నగర్ (సీసీ. రోడ్స్ )యూ జి డి సమస్యలపై డివిజన్ మాజీ లికార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు(. యూ జి డి .సీసీ. రోడ్డ్ ). పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మహంకాళి. వెంకటేష్. ఎర్ర లక్ష్మయ్య. దుర్గయ్య.. నరసింహ. దుర్గేష్. బస్తీ వాసులు పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్

# నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

అక్రమ ఫైనాన్స్,వడ్డీ దందాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఏకకాలంలో ఆకస్మిక దాడులు

అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు....

అనుమతులు లేకుండా ఫైనాన్స్,వడ్డీ వ్యాపారం చేస్తే కేసులు నమోదు...

06 కేసులు నమోదు, రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు 1,77,000 ,విలువ గల బంగారు,వెండి ఆభరణాలు స్వాధీనం

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్న సిరిసిల్ల :** జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39, 65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై

# ప్రజల్లో అవగాహన పెంచాలి



**రాజన్న సిరిసిల్ల :** మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# అరెస్ట్‌కు సిద్ధం... బెయిల్ అడగను



**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తాను చేసిన వ్యాఖ్యల వివాదంపై నమోదైన కేసుల విషయంలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, తాను అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. “నాపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే నన్ను అరెస్ట్ చేస్తారని నాకు సమాచారం అందింది. నేను ఎక్కడికీ వెళ్లను, ఇంట్లోనే ఉంటాను, అరెస్ట్ చేసుకోండి. ఇప్పటివరకు నేను ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు, వేయను కూడా. కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా ఇంకా వేయలేదు. నేను అరెస్ట్‌కు సిద్ధం. చేసుకోండి” అని ఆయన సవాల్ విసిరారు.తన జీవితంలో అనేక అనుభవాలు ఉన్నాయని, జైలు జీవితం అనే అనుభవం మాత్రమే మిగిలి ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. “నాకు విద్యార్థి ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, చట్టసభలు, మీడియాలో పనిచేసిన అనుభవాలు ఉన్నాయి. జైలు జీవితం అనుభవం లేదు. ఒకవేళ అది కూడా వస్తే, నా ఆత్మకథ రాసుకోవడానికి అదొక పరిపూర్ణమైన అధ్యాయం అవుతుంది” అని ఆయన పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి. అయితే, ఆ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ కూడా, ఆయన వ్యాఖ్యల ఉపసంహరణను ఆమోదిస్తూ ఈ వివాదానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా తెలిపింది. అయినప్పటికీ, అరెస్ట్ ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయనంటే నాకు గౌరవంఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. “ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?” అని పవన్ మండిపడ్డారు.పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. “తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి” అని ఆయన అన్నారు.గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. “నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి” అని గట్టిగా హెచ్చరించారు.




# అనన్యా పాండే డ్యాన్స్‌పై ట్రోలింగ్..

## కూతురుకి మద్దతుగా నిలిచిన చుంకీ పాండే!

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే నటించిన తాజా చిత్రం 'చంద్ మేరా దిల్' లోని ఒక చిన్న డ్యాన్స్ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఆమె తీవ్ర స్థాయిలో ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో అనన్య చేసిన భరతనాట్యం స్టెప్పులపై క్లాసికల్ డ్యాన్సర్లు, నెటిజన్లతో పాటు కొందరు రాజకీయ నాయకులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శాస్త్రీయ నృత్యాన్ని ఆమె అవమానించిందంటూ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆమె తండ్రి, ప్రముఖ నటుడు చుంకీ పాండే తన కుమార్తెకు మద్దతుగా నిలుస్తూ ట్రోలర్లకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రజలు కనీసం ఆ డ్యాన్స్ వెనుక ఉన్న సందర్భాన్ని అర్థం చేసుకోకుండానే విమర్శలు గుప్పిస్తున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ఎంతమాత్రం సాంప్రదాయ భరతనాట్యం కాదని, కేవలం కాలేజీ రోజుల్లో విద్యార్థులు సాంస్కృతిక వేడుకల్లో చేసే ఒక రకమైన ప్రయోగాత్మక ఫ్యూజన్ డ్యాన్స్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛమైన భరతనాట్యం నేర్చుకోవడానికి దాదాపు 20 ఏళ్ల కఠోర సాధన, క్రమశిక్షణ అవసరమని, అది ఎంతో సాంకేతికతతో కూడుకున్నదని చెబుతూ, ఈ సినిమాలో చూపించింది కేవలం సంప్రదాయ నృత్య మూలాలతో కూడిన భవిష్యత్ అడ్వాన్స్‌డ్ డ్యాన్స్ రూపాల కలయికే తప్ప శాస్త్రీయ ప్రదర్శన కాదని వివరించారు. కాబట్టి సినిమా చూడకుండా ఎవరూ తొందరపడి స్పందించవద్దని ఆయన కోరారు. మరోవైపు ఈ చిత్ర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ అనన్య ఆర్. కురుప్ కూడా నటి అనన్యా పాండేకు మద్దతుగా నిలిచారు. షూటింగ్ సెట్స్‌కు సంబంధించిన కొన్ని తెరవెనుక చిత్రాలను పంచుకుంటూ, తన కంఫర్ట్ జోన్ దాటి ఒక సరికొత్త శాస్త్రీయ నృత్య రూపాన్ని ప్రయత్నించడానికి చాలా ధైర్యం, అంకితభావం కావాలని ఆమె పేర్కొన్నారు. భరతనాట్యంలో పట్టు సాధించడానికి ఎన్నో ఏళ్లు పడుతుందని, కానీ అనన్య చాలా తక్కువ సమయంలోనే ఎంతో కష్టపడి తన నటనతో మెప్పించిందని ప్రశంసించారు.

### 'కాంతార' వివాదం:

# మైసూర్ చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న రణవీర్ సింగ్



బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ మంగళవారం ఉదయం కర్ణాటకలోని మైసూర్‌లో గల ప్రముఖ చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ముగింపు వేడుకల్లో రణవీర్ సింగ్, నటుడు రిషబ్ శెట్టి నటించిన 'కాంతార' చిత్రంలోని పవిత్రమైన భూతకోల నృత్యాన్ని అనుకరిస్తూ ప్రదర్శన ఇవ్వడం పెద్ద వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో దైవాన్ని ఉద్దేశించి చేసిన కొన్ని వ్యాఖ్యలు కన్నడిగుల, దైవ భక్తుల మతాచారాలను, సెంటిమెంట్లను గాయపరిచాయంటూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడమే కాకుండా, ఒక లాయర్ ఇచ్చిన ఫిర్యాదుతో రణవీర్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ (ఫీ×=) కూడా నమోదైంది. ఈ వివాదంపై రణవీర్ సింగ్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించి, తాను ఎవరి భావాలను దెబ్బతీయాలని అలా చేయలేదని, రిషబ్ శెట్టి నటనపై గౌరవంతోనే చేశానని చెబుతూ కోర్టుకు నిరభ్యంతర క్షమాపణలు సమర్పించారు. ఆయన క్షమాపణలను స్వీకరించిన హైకోర్టు, రణవీర్ సింగ్‌పై ఉన్న కేసును కొట్టివేస్తూ, ప్రాయశ్చిత్తంగా నాలుగు వారాల లోపు మైసూర్ చాముండేశ్వరి దేవిని దర్శించుకోవాలని ఆదేశించడంతో, ఆ గడువు ముగిసేలోపే ఆయన అత్యంత రహస్యంగా మైసూర్ చేరుకుని సాధారణ భక్తుడిలా మాస్క్ ధరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో దాదాపు పది నిమిషాల పాటు గడిపిన రణవీర్ సింగ్‌ను ఆ తర్వాత పూజారులు గుర్తించి ప్రత్యేకంగా సత్కరించారు. అయితే ఈ ఆలయ దర్శనానికి సరిగ్గా ఒక్క రోజు ముందే రణవీర్ సింగ్‌కు చిత్ర పరిశ్రమ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కాల్సిన ప్రతిష్టాత్మక చిత్రం 'డాన్ 3' నుండి రణవీర్ సింగ్ అకస్మాత్తుగా తప్పుకోవడంతో నిర్మాతలకు దాదాపు 45 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందనే కారణంతో, 'ఫెడరేషన్ ఆఫ్ వెస్టర్న్ ఇండియా సినీ ఎంప్లాయీస్' ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే రణవీర్ సింగ్‌తో లైట్‌మెన్, కెమెరామెన్, స్పాట్ బాయ్స్ వంటి ఏ సినీ కార్మికుడూ సహకరించకూడదంటూ 'సహాయ నిరాకరణ' నోటీసులు జారీ చేస్తూ నిషేధం విధించింది. ఈ వివాదం సర్దుమణిగే వరకు రణవీర్‌తో ఎవరూ పనిచేయరని ఆ సంస్థ స్పష్టం చేసింది. ఇలా ఒకవైపు 'కాంతార' వివాదంలో కోర్టు ఆదేశాల మేరకు చాముండేశ్వరి దేవి ఆలయాన్ని సందర్శించడం, మరోవైపు 'డాన్ 3' వివాదం కారణంగా బాలీవుడ్ ఫిల్మ్ బాడీ నిషేధాజ్ఞలను ఎదుర్కోవడం ప్రస్తుతం సినిమా పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# సొంతూరు జాతరలో దేవిశ్రీ ప్రసాద్ మాస్ సందడి..





టాలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న 'రాక్‌స్టార్' దేవిశ్రీ ప్రసాద్ మరోసారి తన సొంత గ్రామంపై ఉన్న ప్రేమను చాటిచెప్పారు. సంగీతంతో కోట్లాది మంది అభిమానులను అలరిస్తున్న డీఎస్పీ, తన మూలాలను మాత్రం ఎప్పటికీ మర్చిపోనని మరోసారి నిరూపించారు. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ తన సొంత ఊరు, అక్కడి సంప్రదాయాలు, గ్రామీణ సంస్కృతితో ఆయనకున్న అనుబంధం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాయవరం మండల పరిధిలో ఉన్న వెదురుపాక గ్రామం దేవిశ్రీ ప్రసాద్ కుటుంబానికి ప్రత్యేకమైన ప్రదేశం. ఆయన తండ్రి, దివంగత రచయిత సత్యమూర్తి స్వస్థలం కావడంతో ఈ గ్రామంతో డీఎస్పీకి చిన్ననాటి నుంచే ఆత్మీయ బంధం ఉంది. ఇటీవల వెదురుపాకలో ఘనంగా నిర్వహించిన పోలేరమ్మ అమ్మవారి జాతరలో దేవిశ్రీ ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. సెలబ్రిటీ హోదాను పక్కనపెట్టి గ్రామస్తులతో కలిసిమెలిసి జాతరలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం డీఎస్పీ స్థానిక గరగ నృత్య కళాకారులతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులు వేయడం అక్కడి వారిని ఆనందంలో ముంచెత్తింది. జాతరలో గ్రామీణ వాతావరణంలో ఆయన చేసిన డ్యాన్స్, ప్రజలతో కలిసిపోయిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు కూడా "ఇదే అసలు డీఎస్పీ స్టైల్", "స్టార్ అయినా గ్రామాన్ని మర్చిపోలేదు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక దేవిశ్రీ ప్రసాద్ జాతరలో చేసిన సందడిని ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ఎల్లమ్మ టీమ్ ప్రత్యేకంగా ఉపయోగించుకుంది. జాతరలోని వీడియోలు, కోనసీమ ప్రకృతి అందాలు, పోలేరమ్మ ఆలయంలో డీఎస్పీ పూజలు, గ్రామీణ కళాకారులతో కలిసి చేసిన డ్యాన్స్ క్షణాలను సేకరించి ప్రత్యేక వీడియోగా రూపొందించింది. ఈ వీడియోకు "ఋూా రాష్ట్రశీఘం ఎప్త్రవ రాజూఅతీఊ్ రాట ఎఆం ఎఆశ్రీశ్రీఋస్త్రవ జీఫ్ఘ్ఘుతీఘు" అనే టైటిల్‌ను పెట్టి విడుదల చేశారు. ఇందులో గ్రామీణ సంస్కృతి, జాతర ఉత్సాహం, డీఎస్పీ మాస్ ఎనర్జీ అన్నీ కలగలిపి చూపించారు. ముఖ్యంగా 'ఎల్లమ్మ' సినిమా గ్లింప్స్‌లో వినిపించిన జానపద బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో ఈ వీడియోను ఎడిట్ చేయడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఎల్లమ్మ సినిమాకి డీఎస్పీ కేవలం హీరోగానే కాకుండా సంగీత దర్శకుడిగానూ తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో, ఎల్లమ్మ అమ్మవారి ఆరాధన చుట్టూ తిరిగే కథతో రూపొందుతున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.



# ఇండస్ట్రీలో నాకు ఇష్టమైన హీరోయిన్ ఆమెనే.. కలిసి కెరీర్ స్టార్ట్ చేశాం..

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు హీరోగా దూసుపోయిన నటుడు సుమన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. కానీ ఆ తర్వాత నెమ్మదిగా గ్రాఫ్ తగ్గిపోయింది. ఆ తర్వాత కంటెంట్ ప్రాధాన్యతను బట్టి సహాయ నటుడిగా కనిపించి మెప్పించారు. బుల్లితెరపై పలు సీరియల్స్, వెండితెరపై వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన సినీ ప్రయాణం, ప్రాజెక్టులు, తన అభిమాన సహనటి గురించి చెప్పుకొచ్చారు. మంగళూరులో పుట్టి, చెన్నైలో విద్యనభ్యసించి, కోలీవుడ్‌లో అడుగుపెట్టి, టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. "కౌబాయ్", "లవ్ బాయ్" , మార్షల్ ఆర్ట్స్‌తో "కరాటే బాయ్" వంటి విభిన్నమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. నిజాయితీ గల పోలీస్ అధికారిగా, వ్యవస్థ మీద పోరాటం చేసే నాయకుడిగా, అమాయకమైన బావమరిదిగా, అలాగే అన్నమయ్యను ఆశీర్వదించిన వెంకటేశ్వర స్వామిగా పలు మరపురాని పాత్రలతో సుమన్ అలరించారు.

ప్రస్తుతం సుమన్ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో చురుకుగా నటిస్తున్నారు. ఇటీవల ఒరియా చిత్రాల్లో కూడా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఒక ఒరియా చిత్రంలో తెలుగు , ఒరియా వెర్షన్లకు ఒకే పాత్రను పోషించే అవకాశం లభించిందని తెలిపారు. వివిధ భాషల్లో సంభాషణలను సులభంగా అర్థం చేసుకోవడానికి, వాటిని ఇంగ్లీష్ లో వ్రాసుకుంటానని ఆయన వెల్లడించారు. ముగ్గురు అందమైన నటీమణులలో తన బెస్ట్ కోస్టార్ ఎవరని అడిగినప్పుడు, సుమన్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తాను విజయశాంతితో, భానుప్రియతో ఎక్కువగా నటించినట్లు పేర్కొన్నారు. అయితే, తన అభిమాన సహనటి విజయశాంతి అని స్పష్టం చేశారు. వారిద్దరి మధ్య ఉన్న అద్భుతమైన కెమిస్ట్రీ, ఇద్దరూ తమ కెరీర్‌ను దాదాపు ఒకే సమయంలో ప్రారంభించడం,, "నేటి భారతం" చిత్రం ద్వారా స్టార్‌డమ్ సాధించడం వంటి కారణాలను సుమన్ ప్రస్తావించారు. వారి జోడీ విజయం వెనుక వారి నటన కీలకమని ఆయన అన్నారు. తనకు ఇష్టమైన పాటల గురించి మాట్లాడుతూ, "బావ బావమరిది" చిత్రం నుండి గజ్జగల్లు మన్నది, "20వ శతాబ్దం" చిత్రం నుండి అమ్మని మించిన దైవం ఉన్నదా, తన మొదటి చిత్రం "తరంగిణి" నుండి తరంగిణి ఓ తరంగిణి వంటి పాటలను తనకు ఇష్టమైన పాటలు అని అన్నారు పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com